విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 19, డిసెంబర్ 2024

మానవ హక్కుల జోనల్ సెక్రెటరీగా ఈశ్వర్

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఎన్‌హెచ్‌ఆర్‌పిఎఫ్ జోనల్ సెక్రెటరీగా ఈశ్వర్‌ను ఎంపిక చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశానని, నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు సంస్థ రాష్ట్ర సీఈవో తూము రామచంద్ర నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు బిఎస్ కృష్ణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భూ సమస్యలకు తక్షణ పరిష్కారం

విశాలాంధ్ర–బెలుగుప్ప : గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే గ్రామ సభల లక్ష్య మని తహసీల్దార్ షర్మిల అన్నారు. బుధవారం మండలంలోని కాలువపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ భూ కొలతల తేడాలు. సర్వే నంబర్లు తేడాలు. సర్వే నంబర్‌లో మార్పులు వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. ఆర్‌ఐ. రామదేవి, విఆర్‌ఓ మధుసుదన, విలేజ్ సర్వేయర్ విమల, పంచా యతీ కార్యదర్శి గోపాల్, సర్పంచ్ పెద్దన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

విశాలాంధ్ర–శింగనమల : అనంతపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నివాసం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన మాదిగల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు ని టీడీపీ ఎస్సీసెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండి పోగు లవ్రిస్వామి మర్యాదపూర్వకంగా కలిసిశుభాకాంక్షలు తెలిపారు.

21న రాయదుర్గంలో జాబ్ మేళా

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్: ఈనెల 21 న రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రముఖ కంపెనీలు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, ఫ్లిప్ కాట్ కంపెనీ వారు జిల్లాకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ / డిగ్రీ పూర్తి చేసిన వారు సర్టిఫికెట్లతో శనివారం ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9182920381కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

హెటీరో కంపెనీకి బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో కళాశాలలో బుధవారం హెటిరో ఫార్మాస్యూటికల్స్ కంపెనీ ప్రాంగణ నియామకాల ప్రక్రియ నిర్వహించింది. ఇందులో 16 మంది విద్యార్థులు ఉద్యోగాలను పొందారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.పల్లె వెంకట్‌కృష్ణ కిషోర్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీధర్, మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, నియామకాల ఇంచార్జ్ వేంకటేశ్ నాయక్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణ చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర–శెట్టూరు : మండల వ్యాప్తంగా మామిడి, చీనా, టమోటా పంటలకు ఆశించే తెగుళ్ల నివారణ చర్యలు తీసుకోవా లని హార్టికల్చర్ అధికారి గౌసియా బేగం పేర్కొన్నారు. బుధ వారం బసంపల్లి గ్రామంలో రైతు అమర రామిరెడ్డి తోటలో చీనా మామిడి పంటలకు తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం మామిడి పంటలో తేనె మంచి పురుగులకు ఇమిడాకాప్రైడ్ 0.5 నీటిలో కలిపి పిచికారి చేస్తే పూత కాపు సమయంలో పిచికారి చేస్తే సమరవంతంగా నివారించొచ్చు అన్నారు. చీనిలో పల్లాకు తెగులు నివారణకు జింక్ సల్ఫేట్ 5 గ్రా. నీటిలో కలిపి సంవత్సరం నాలుగుసార్లు పిచికారి చేయాలని సూచించారు. హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర–బొమ్మనహాల్: మండలంలోని ఉద్దేహాల్, శ్రీధం ఘట్ట గ్రామాలలోని సొసైటీలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కళ్యాణదుర్గమ్మ ఆర్డీవో వసంత బాబు బుధవారం తనిఖీ చేశారు. ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని, సీరియల్ క్రమంలో తూకం వేస్తున్నార లేదా అని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేయాలని తర్వాత తూకం వేసిన దాన్యం బస్తాలను అలాట్ అయిన రైస్ మిల్లులకు వెంటవెంటనే పంపించాలని సూచించారు. ధాన్యం కుప్పలను సీరియల్ క్రమంలో ఎంట్రీ చేయాలని తెలిపారు. తూకం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం లో తహసిల్దార్ మునివేలు, వ్యవసాయాధికారి సాయికుమార్ సొసైటీ సీఈఓ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

రైతుపై పోలీసులు దౌర్జన్యం

విశాలాంధ్ర–గార్లదిన్నె: మండలంలోని కల్లూరు గ్రామం సర్వేనెంబర్ 275/8 లెటర్ హరిజన నెంబర్ నారాయణ మన వడు ఆదెన్న గార్లదిన్నె ఎమ్మార్వోకి భూమి రికార్డులన్నీ చూపించి తమ తాత నుంచి వచ్చిన భూమిలో మామిడి చెట్లులో ట్రాక్టర్లతో సేద్యం చేసుకుంటుంటే పోలీసులు దౌర్జన్యం చేశారు. ఆదెన్నకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు సార్ అని పోలీసు వారిని జై భీమ్ రామాంజనేయులు అడుగుతుండగానే తనను పోలీసులు అనుచితివాక్యాలు మాట్లాడుతూ తోసివేయడం వేశారని, వారి తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

గార్లదిన్నె మండలంలో నేడు పవర్‌కట్

విశాలాంధ్ర–గార్లదిన్నె: మండలంలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు. కల్లూరు సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి 4గంటల వరకు కణంపల్లి, ఇల్లూరు, ఎద్దులపల్లి, కల్లూరు గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. గ్రామస్తులు రైతులు తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సిమెంట్ గోడౌన్‌ను తనిఖీ చేసిన డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్

విశాలాంధ్ర–యాడికి : మండల కేంద్రంలోని సిమెంట్ గోడౌన్‌ను గుంతకల్ డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ మధుసూదన్ రెడ్డి బుదవారం తనిఖీ చేశారు.అదేవిదంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద సొంత స్థలంలో నిర్మించిన ఇళ్లను, చందన రోడ్ లేఔట్ లో నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. ఆయన తో పాటు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాషావలి, అసిస్టెంట్ ఇంజనీర్ లోకేష్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మధుపాల్గొన్నారు.

ఆవులదట్లలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్ : మండల పరిధిలోని అవుల దట్ల గ్రామంలో బుధవారం రెవిన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పట్టాదారు పాసు పుస్తకాల కోసం–5 అర్జీలు, జాయింట్ పట్టదారుల సబ్–డివిజన్ కొరకు–4, రాస్తా కొరకు–1, హద్దులు చూపించుటకు–1 మొత్తం 11 దరఖాస్తులు వచ్చియున్నాయని తెలిపారు.

బీజేపీ కుట్రతోనే జమిలి ఎన్నికలు...

- ఈవీఎం ట్యాంపరింగ్ చర్చలు జరక్కుండా మళ్లించడానికే జెమిలి ఎన్నికలు...
- టిడిపి, వైసిపి, జనసేన, బిజేపీతో జాగ్రత్త...
- ఏప్రిల్, మే, జూన్‌లలో సిపిఐ మహాసభలు..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్...

విశాలాంధ్ర గుంతకల్లు : బిజెపి ప్రభుత్వం ఒకేసారి అన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరపాలని పార్లమెంట్లో బిల్లు పెట్టి బిజెపి పెద్ద కుట్ర చేపట్టిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ..దేశంలో ఒకేసారి ఎన్నికలు జరపాలని బిజెపి చూస్తుందని అన్నారు.జెమిలి ఎన్నికలు జరపడానికి పార్లమెంట్లో బిల్లు కూడా బిజెపి పెట్టిందన్నారు. పార్లమెంటు అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరపాలంటే భారీ ఖర్చుతో కూడుకుందని అన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అవుతుందని తెలిపారు. 2024 ఎన్నికలు కూడా అన్ని రాష్ట్రాల్లోనే సార్వత్రిక ఎన్నికలు నాలుగు రాష్ట్రాల్లో 7 దఫాలుగా ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలు ఎన్నికలు జరిగాయని అయితే ఒకే రోజు సార్వత్రిక ఎన్నికలు ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ఇది పెద్ద బోగస్ ఇది ప్రజలను మోసం చేయడానికి పూనుకున్న కుట్ర అని అన్నారు. నిజంగా ఖర్చు తగ్గించాలని ఉద్దేశం ఉంటే ప్రజా ప్రతినిధుల జీతభత్యాలను ఖర్చులను పెన్షన్ కూడా తగ్గించిన తర్వాత ఎన్నికలు జరపాలని తెలిపారు. అన్ని రాష్ట్రాల నాయకులు కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం కేసులు బనాయిస్తుందనే భయంతోనే మద్దతు తెలిపారని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డికి మళ్లీ ఎలక్షన్లు వస్తాయనే ఆలోచనతో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని అన్నారు. పార్టీలను నిర్వీర్యం చేయడానికి జమిలి ఎన్నికలు తెరపైకి తెచ్చారన్నారు. దేశ వ్యాప్తంగా హర్యానాలో మహారాష్ట్రలోను ఈవీఎం ట్యాంపరింగ్ ద్వారా గెలుపొందారని అయితే ప్రజలు ఈవీఎం ట్యాంపరింగ్ విషయాలు చర్చలు మాట్లాడుకోవడాలు జరక్కుండా ఈ విషయాలను మళ్లించడానికి జమిలి ఎన్నికలు ఇప్పుడు తీసుకొచ్చి కుట్రలు చేస్తుందని అన్నారు. బిజెపి చేసే కుట్రలు ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వం కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏ నిమిషంలోనైనా ప్రభుత్వాన్ని మార్చే పరిస్థితి కూడా ప్రయత్నం చేయవచ్చని అన్నారు.టిడిపి, వైసిపి పార్టీలో ఇప్పటికైనా జాగ్రత్తలు వహించాలని సూచించారు. జనసేన పవన్ కళ్యాణ్ బిజెపితో దోస్తీ లేకుంటే జనసేన పార్టీ బతికిబట్ట కడుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలను కబళించేందుకు అన్ని రాష్ట్రాలలో బిజెపినే ఉండాలనే ఉద్దేశంతో అమలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాల,కు ఒకసారి జరగబోయే సిపిఐ మహాసభలు ఏప్రిల్, మే, జూన్‌లలో సిపిఐ మహాసభలు గ్రామస్థాయి శాఖ, మండలాల స్థాయి శాఖ జరగనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో జిల్లా మహాసభలు పూర్తిచేసుకుని ఆగస్టులో రాష్ట్ర మహాసభలు నిర్వహించి, సెప్టెంబర్ 21 నుండి 25 వరకు ఆల్ ఇండియా జాతీయ మహాసబలు ఛండీఘర్‌లో జరుగుతా యని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరభద్ర స్వామి, మహేష్, గోపీనాథ్, ఎస్. ఎం.డి గౌస్, రాము రామాంజ నేయులు కుళ్లాయప్ప, పుల్లయ్య, సురేష్ మురళి,వినోద్ పాల్గొన్నారు.

లీకేజులు అరికట్టి చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...

విశాలాంధ్ర–నార్పల : మండలంలోని హెచ్.ఎల్.సి. కెనాల్ 84కెఎం వద్ద నుండి 96కెఎం వరకు దాదాపు 10 కి.మీ.లు కెనాల్ వెంబడి నడుస్తూ, సక్రమంగా నీటి పారుదల జరుగు తుందో లేదోనని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్లూరు మండలం చింతకుంట గ్రామంలో కెనాల్ కు గండి పడితే 48 గంటల్లో నే మరమ్మతు పనులు చేపట్టి, గేట్లు కూడా అమర్చి, 230 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే,105 క్యూసెక్కుల నీరు మాత్రమే చెరువులకు చేరుతున్నదని, నీటి విడుదల చేసిన చోటు నుండి చెరువుల కు నీరు చేరే వరకు ఉన్న కెనాల్లో పిచ్చి మొక్కలు, వ్యర్థాలు, బండరాళ్లతో ఉండటంతో నీటి ప్రవాహ వేగం తగ్గడాన్ని గమనించినట్లు తెలిపారు. గత 5 సం.లలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి వనరుల ను గాలికి వదిలేయడమే కారణమని విమర్శించారు. లీకేజీలను పట్టించు కోకుండా నీటిని వృధా చేసి, పంటలకు తగ్గ సాగునీరు అందించ లేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో చాలా శ్రద్ధపెట్టి పనిచేస్తుందని తెలిపారు. ఎక్కడా లీకేజీలు లేకుండా, ఎప్పటికప్పుడు లష్కరులను, జె.ఈలను హెచ్.హెచ్. సి. కెనాల్ గట్టుల గురించి నిఘా పెట్టే విధంగా పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నీటి డిస్ట్రిబ్యూటరీల పరిధిలోని లీకేజీలు తక్షణమే మరమ్మతు చేయాలన్నారు.

రైల్వే పోస్టల్ ఉద్యోగుల సంఘం నిరసనకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మద్దతు

విశాలాంధ్ర గుంతకల్ పట్టణంలో బుధవారం పదవ రోజు (స్పీడ్ పోస్ట్) లాంటి ఐసిహెచ్‌ను గుంతకల్ నుండి అనంతపురానికి తరలింపును వ్యతిరేకిస్తూ దీక్ష చేస్తున్న రైల్వే మెయిల్ సర్వీస్ సంఘానికి మద్దతు తెలిపిన సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ అదేవిధంగా గుంతకల్ సీ.పీ.ఐ నియోజక వర్గ కార్యదర్శి ఎం.వీరభద్రస్వామి, సి.పి.ఐ నియో జక వర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, సి.పి.ఐ పట్టణ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ ఎస్.ఎండి. గౌస్ సి.పి.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధరకు కందులు కొనుగోలు చేయాలి

కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర–అనంతపురం: జిల్లాలో కందులు పండించిన రైతుల వద్ద నుండి ప్రతి రోజు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధరకు కందులు కొనుగోలు చేయాలని కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 2024 – 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ సీజన్‌లో కందుల కొను గోలు గురించి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించి పలు సూచ నలు, ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో రేపటి నుండి కంది కొనుగోలుకై ఆర్.యస్. కేలలో రైతుల పేర్లు నమోదు ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. డి.ఆర్.డి.ఎ పిడి, డి.సి.ఓ డి.సి.యం.యస్ వారు వారికి కేటాయించిన కొను గోలు కేంద్రా లను ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ వారికి గోదాముల వద్ద మరియు కొనుగోలు కేంద్రాలలో జరుగు కార్యకలాపాలు సజావుగా జరిగేలా చూసుకోవాలని, కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు, కొనుగోలు చేసిన పంటను గోదాములకు రవాణా చేయుటకు, భద్రపరచుటకు గోదాములు సిద్ధముగా ఉంచుకోవా లన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేశ్వరి, జిల్లా మార్కెటింగ్ అధికారి సత్యనారాయణ చౌదరి, డి.ఆర్.డి.ఎ పిడి7 ఈశ్వరయ్య, డిటిసి వీర్రాజు, జిల్లా సహకార శాఖ అధికారి అరుణకుమారి, జిల్లా సరఫరా శాఖ అధికారి వెంకటే శ్వర్లు, మేనేజర్, డి.సి.యం.యస్, మేనేజర్ యస్.డబ్ల్యు.సి, ఇతర సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో సంపద సృష్టి.. జేఎన్‌టీయూ డైరెక్టర్ సత్యనారాయణ

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: వ్యర్థ పదార్థాలతో కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి భూమిక పోషించడంతో పాటు సంపద సృష్టించవచ్చునని జేఎన్టీయూ అకాడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ ఆచార్య ఎస్‌వి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో సస్టైనబుల్ డెవలప్మెంట్ పై అధ్యాపకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. వ్యర్థ పదార్థాల పునరుద్ధరణ, సాంకేతిక విజ్ఞానం వినియోగం, ఇంధన వనరులు, రసాయన మూలాలను తొలగించి ప్రకృతి నిర్మాణానికి తోడ్పాటును అందించేలా మార్గాల వివరించారు. ఎస్కే యూనివర్సిటీ ఆచార్య కె.నాగభూషణం మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన 17 సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రొ. టి. బాలనరసయ్య, కోకోఆర్డినేటర్ ఆచార్య దిలిప్ కుమార్ , విభాగ అధిపతి డా. ఎమ్. కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీ సమస్యను పరిష్కరించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర–యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు వెంగమా నాయుడు కాలనీ అంగనవాడి స్కూల్ వద్ద పైప్ లైన్ లీకేజ్ కావడంతో అంగన్వాడి స్కూల్ కి నీరు రాకపోవడం తో గత కొద్ది రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. మూడుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా పట్టించుకోని పంచాయతీ అధికారులు అంగన్వాడి స్కూల్ టీచర్ ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించండి అంటూ మండల జనసేన పార్టీ యాడికి కన్వీనర్ కోడి సునీల్ కుమార్ ఫిర్యాదు చేశారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చేపిస్తాం అంటూ హామీ ఇచ్చారు అందుకు ఇవాళ పంచాయతీ లీకేజీ స్థలం వద్దకు వెళ్లి పైపు లైను సమస్యను క్లియర్ చేశారు. పైప్ లైన్ లీకేజీ సమస్యను జనసేన నాయకులు పరిష్కరించడంతో కాలనీ వాసులు అంగన్వాడి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల జనసేన ప్రధాన కార్యదర్శులు మధు ఆచారిపెనుగొండ నాగభూషణం వేల్పుల మల్లికార్జున సోమ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన నిధులు విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండు

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రధాన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చుని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వాటర్ ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన విడుదల కానందున ప్రైవేటు కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడిన ఇంతవరకు జీవో నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ ఫీజు, రీయింబర్స్మెంట్, వసతి దీవెన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు.అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్‌కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాధాజ్యోతి జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్, వెంకట్, నాయక్ వంశీ, చందు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమామహేష్ నాయకులు సమీర్, వేణు, శ్యామ్, తరుణ్, అభిషేక్, తారక్, యశ్వంత్, కార్తీక్, జోసెఫ్, భాష, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేయాలి

:ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు

విశాలాంధ్ర–బెలుగుప్ప: జిల్లా వ్యాప్తంగా భూతగదాలు గట్లు సమస్యలు రాస్తా వివాదాలు ఒకరి సర్వే నెంబరు పొలములో మరొకరి అధీనంలో భూక్రమణలతో పాటు అనేకమైన భూసమస్యలు ఉన్నాయని ఈ సమస్యలన్నింటిని రెవెన్యూ సదస్సులో పరిష్కారం చూపాలని ఏ పి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. హెచ్ .రాయుడు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రీసర్వే గ్రామాల రైతుల సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని రీసర్వే గ్రామాలలో నిధుల దుర్వినియోగం తప్ప రైతులకు ఓరిగిందేమి లేదని రీ సర్వేవల్ల భూ విస్తీర్ణము చాలా తగ్గిపోయి రైతులు బ్యాంకులలో ఋణాలు తీసుకోవాలన్నా అనేకమైన ఇబ్బందులు జాయింట్ ఎల్ పి నెంబర్లు రైతులకు కేటాయించడం వల్ల వారసులకు రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశము లేకుండా పోయిందని మరొకరికి అమ్ముకోవడానికి వీల్లేదని ఇలా అనేకమైన సమస్యలు ఉన్నాయన్నారు రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధలు క్షేత్రస్థాయిలో పరిశీలించి గత ప్రభుత్వంలో చేసిన రీసర్వే గ్రామ ఎల్ పి నంబర్లను రద్దు చేయాలని భవిష్యత్తులో మిగతా గ్రామాలలో రీ సర్వే చేపట్టకూడదని 2020 అడంగల్ వన్ బి ప్రకారం ఆన్ లైన్ లో నమోదు చేసి ఈ పాసు పుస్తకాలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మానవులను సన్మార్గంలో నడిపించడమే క్రిస్మస్ సందేశం

ఏపీపిటిడి ఈపీఎఫ్ అధ్యక్షులు శ్యామ్ కుమార్

విశాలాంధ్ర–ఉరవకొండ : మానవులను చెడును విడిచిపెట్టి మంచి మార్గంలో నడిపించడమే క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఏపీపీ టిడి ఈపీఎఫ్ అధ్యక్షులు శ్యాం కుమార్ పేర్కొన్నారు. ఉరవకొండ డిపో ఏపీపిటిడి ఈపీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలు ఉరవకొండలోని శాలెం క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులగా పుట్టిన ప్రతి ఒక్కరు తనతో పాటు తన కుటుంబ సభ్యులను మంచి మార్గంలో నడిపించాలని ఇరుగు పొరుగు వారికి చేతనయి నంత సహాయం చేయాలని ఎన్నో మంచి విషయాలు బైబిల్ గ్రంథంలో ఏసుక్రీస్తు ప్రభువు బోధించారన్నారు. తనతో పాటు తన పొరుగు వారిని ప్రేమించాలనేదే క్రిస్మస్ సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటిడీ ఈపీఎఫ్ కార్యదర్శి అంకరాజు, కమిటీ సభ్యులు రెవరెండ్ బాబ్జి, రెవరెండ్ రమేష్, పాల్ కుమార్, నాగరాజు, లిడియమ్మ, సునీల్, ఎమ్మెస్ రాజు, కృపాకర్, సుబ్రహ్మణ్యం ఏ ఎమ్ ఎఫ్ డిపో ఎల్ హెచ్ దేవప్ప సూపర్వైజర్ ఈడి అంజనేయులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తాం..

విశాలాంధ్ర–పామిడి: మండలంలోని గజరాంపల్లి నీలూరు గ్రామాల్లో బుధవారం తహసీల్దారు శ్రీధర్ మూర్తి, యంపిడిఓ తేజోష్ణల ఆధ్వర్యంలో రైతు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా.. వారి బిడ్డల భవిష్యత్తుకు ప్రధాన ఆసరా అందుకే ప్రతి ఒక్కరూ భూమిని తన ప్రాణంగా చూసుకుంటారన్నారు.. గత ప్రభుత్వం ఐదే కాలంలో భూకబ్జాలు, రికార్డు మార్పులు రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టిందన్నారు. ఆ భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి గ్రామాల్లోని సమస్యల పరిష్కరిస్తున్నామని, ఈ అవకాశాన్ని బాధితులు వినియో గించుకోవాలని తెలిపారు. రెండు గ్రామాల్లో 37 మంది సమస్యలు గల రైతులు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన డిప్యూటీ ఎమ్మార్వో లక్షినారా యణరెడ్డి ఆర్వోలు ఆర్ఐ సర్వేయర్లు పాల్గొన్నారు.

పొలంలోకి దూసుకెళ్లిన వరిధాన్యం లారీ

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: మండల పరిధిలోని ఉప్పరహాళ్ క్రాస్, రంగాపురం క్యాంపు గ్రామాల మధ్యలో ఓ లారీ బుధవారం సాయంత్రం పొలాలలోకి వెనుకవైపు నుంచి దూసుకెళ్లింది. ధాన్యం లారీ లోడు అన్నపూర్ణ రైస్మిల్ వద్ద ఉన్న వేబ్రిడ్జి కాటా వేసుకుని వెనుక వైపు వస్తుండగా ఒక్కసారిగా పొలంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. బళ్లారి కళ్యాణదుర్గం రహదారి పక్కన వేబ్రిడ్జి ఉండడంతో లారీ రివర్సు వస్తుండడంతో వాహనాలు ఏవి రాకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు.

ఉపాధి పనుల ప్రగతిపై సమీక్ష

విశాలాంధ్ర–ఆత్మకూరు: మండల ప్రజాపరిషత్ కార్యాలయములో బుధవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల ప్రగతిని గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీడి అనురాధ, ఎంపిడిఓ లక్ష్మీ నరసింహ, ఏపీఓ సుజాత, భాస్కర్, ఏఈ హౌసింగ్ జమీల్ బాషా పాల్గొన్నారు.

నేత్రపర్వంగా బీరప్పస్వామి ఊరేగింపు...

విశాలాంధ్ర–గుత్తి: మండలం పరిధి తురకపల్లి గ్రామ సమీపంలో బీరప్పస్వామి ఊరేగింపును బుధవారం ఘనం గా నిర్వహించారు. కురుబ సంఘం నాయకులు గుత్తి మండలంలోని 10 గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గంగపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా బీరప్ప స్వామి ప్రతిమలను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గంగాధరనోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కనక దాసు సేవా సంఘం నాయకులు కురుబ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : డి.హిరేహాల్ గ్రామ శివారులో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న డి.హీరేహాల్ గ్రామానికి చెందిన రాజేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 48 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి

... సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

విశాలాంధ్ర, తాడిమర్రి : మండలంలోని తాడిమర్రి గ్రామంలో బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా గ్రామ అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే నిధులిచ్చి పల్లెసీమల బాగోగులకు పాటుపడాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించకకుండా నాన్చడంపై మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలందరూ ఆరు గ్యారెంటీ ప్రజలకు అందిస్తారా లేదోనని సందిగ్ధం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో పార్టీ సభ్యత్వాలు చేయించారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, బత్తలపల్లి మండల కార్యదర్శి బండల వెంకటేష్, తాడిమర్రి వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శి లక్ష్మీనారాయణ, దాసు, నన్న పెద్దన్న, నిడిగల్లు రాముడు, చిన్న వెంకట రాముడు, మయం శేషు, ప్రవళిక, రమణమ్మ,రైతు సంఘం మండల కార్యదర్శ రామకృష్ణ, నాగభూషణ, సత్తెప్ప పాల్గొన్నారు

ఘనంగా జాతీయ మైనారిటీ హక్కుల దినోత్సవ వేడుకలు

ఎంఎండిఏ.. రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎం ఎం డి ఏ జిల్లా అధ్యక్షుడు రోషన్ జమీర్ ఆధ్వర్యంలో, వారి కార్యాలయంలో ఘనంగా జాతీయ మైనారిటీ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రోషన్ జమీర్ మాట్లాడుతూ ఎం ఎం డి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవిస్తూ మైనారిటీ ప్రజల హక్కులను పరిరక్షించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు దాదాపీర్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి: కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆటలు, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కలెక్టర్ చేతన్, ఎస్పి రత్న పేర్కొన్నారు. బుధవారం పోలీస్ పెరేడ్ మైదానంలో పోలీస్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ, కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం బందో బస్తు, శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీల పర్యటన విధులు, నేరస్తుల అన్వేషణ, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు అంటూ ఎన్నో విధుల్లో నిమగ్నమై, నిత్యం బిజీగా ఉండే పోలీసులకు వారి మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి స్పోర్ట్స్, గేమ్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి క్రీడ కారుడు క్రీడా ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలు పోటీలు మూడు రోజుల జరుగుతున్నాయన్నారు. జిల్లాలో పని చేస్తున్న పోలీసుల క్రీడాకారుల కోసం ఈరోజు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్‌ను ఓ పండుగ వాతావరణంలో ఉత్సాహంగా నిర్వహిస్తుండడం ఎంతో అభినందనీయమన్నారు. పోటీలో 8 విభాగాల(5,పోలీస్ సబ్ డివిజన్లు, 1- ఏ ఆర్ విభాగం, 1 - హెడ్ క్వార్టర్ విభాగం) నుండి సుమారు 150 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొం టున్నారు. పరుగు పందాలు, కబడ్డీ, కోకో, లాంగ్ జంపు, హై జంప్, షార్ట్ పుట్, షటిల్, టెన్నిస్, టగ్ ఆఫ్ వార్ తదితర వివిధ క్రీడలు, ఆటలకు సంబంధించి పోటీలు నిర్వహించ బడతాయన్నారు. కలెక్టర్, ఎస్పీ మహిళా పోలీసుల వంద మీటర్ల పరుగు పోటీలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ షార్ట్ పుట్ విసిరి వచ్చిన క్రీడకారులలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ,ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, కేవీ మహేష్, శ్రీనివాసులు, ఎస్బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ఐలు మహేష్, వలి, రవికుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్ సింగ్, వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్ఐలు, అన్ని సబ్ డివిజన్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పండుగ పేరుతో ఆర్భాటలేనా?

- సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడంపై సిపిఐ ఆందోళన

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సిమెంట్ రోడ్లు నిర్మించడంలో భాగంగా పల్లె పండుగ పేరుతో రెండు నెలల కిందట ఆర్భా టాలు చేసిన కూటమి ప్రభుత్వం ఆచరణలో విఫలమై మండ లంలో నేటికి సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఐ నాయకులు ముదిగుబ్బ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయ కులు ఇన్చార్జి ఎంపీడీవో దివాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మించడంలో భాగంగా, ముదిగుబ్బ మండలంలో కూడా సుమారు రూ. 3 కోటతో రోడ్లు నిర్మించ డానికి అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. ఈనేపథ్యంలో అక్టోబర్‌లో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ముదిగుబ్బలో ఎన్డీఏ కూటమి నాయకులు ఎంతో ఆర్భాటంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారని, 2 నెలలు అవుతున్న నేటికీ మండలంలో కనీసం ఒక మీటర్ సిమెంట్ రోడ్డు కూడా నిర్మించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు, సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వంలో అర్జీలు చెత్త బుట్టలోకే వెళ్లేవి..

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : గత ప్రభుత్వంలో ఏ కార్యాలయంలో అయినా సరే ప్రజలకు అధికారులు అందు బాటులో ఉండేవారుకాదని .. కనీసం బాధితులను కార్యా లయం మెట్లు కూడా ఎక్కనివ్వలేదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. బుధవారం గంగినేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు అధికారులతో కలిసి హాజరైన ఎమ్మెల్యేకు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూ సమస్యల మీద పలువురు రైతులు అర్జీలు ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలు కూడా గత ఐదేళ్లలో పరిష్కరించకుండా ప్రజల్ని ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి నైన తాను కార్యాలయానికి వెళ్లినా అధికారులు కనిపించ కుండా పోయేవారని, అర్జీలన్నీ చెత్తబుట్టలోకి వెళ్లేవన్నారు. ఇలాంటి సమస్యలు గుర్తించి సీఎం చంద్రబాబు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని, మండలంలో వచ్చే ప్రతి అర్జీ మీద మరోసారి తాను పునః సమీక్షిస్తానన్నారు. గంగినేపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉందని,ఈసారి గ్రామానికి నూతన తారురోడ్డు వేసిన తర్వాతే వస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఇటీవల మరణించిన గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు మల్లెల ఓబులేసు నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తహశీల్దార్ సురేష్ కుమార్, కన్వీనర్ ముత్యాలరెడ్డి, దండు ఓబులేసు, రామసుబ్బమ్మ, అమరేంద్ర పాల్గొన్నారు.

కస్తూర్బా హైస్కూల్ సందర్శించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్

విశాలాంధ్ర-ధర్మవరం: ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ధర్మవరం టీం సభ్యులు సత్యసాయి జిల్లా, జగరాజు పల్లి వద్దనున్న కస్తూరి గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు అందుతున్న చదువు అలాగే భోజన వసతి, హాస్టల్ గదులను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు ఉన్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐహెచ్ ఆర్ పి సి- నేషనల్ లీగల్ అడ్వైజర్ డాక్టర్. సుమలత, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చట్టారవివర్ధన్, ధర్మవరం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్. అప్సర్, ఆంధ్రప్రదేశ్ మీడియా సెల్ ప్రెసిడెంట్ నరేష్, ఏసిబిఐ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ చందు టౌన్ ప్రెసిడెంట్ ఫర్హానా బేగం, టౌన్ సెక్రెటరీ. శ్రీ లక్ష్మి, పర్వీన్, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని 33 గొర్రెల మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: మదనపల్లి వద్ద బెంగళూరు నుంచి సికింద్రాబాద్ వెళుతున్న వందే భారత్ రైలు ఢీకొని 33 గొర్రెలు మృతి చెందాయి. బాధితుడు బడన్నపల్లి శివయ్య కు చెందిన గొర్రెలను మేత కోసం కాపరులు రైల్వే ట్రాక్ అటువైపు తరలిస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ట్రాక్ ఇరువైపులా గొర్రెలు జీవచ్ఛవముల పడి ఉన్నాయి. స్థానిక రైతులు గొర్రెల యజమాని శివయ్యకు సమాచారాన్ని అందించారు. తనకు దాదాపు 5 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన కార్యాలయ ఇంచార్జ్ హరీష్‌బాబు ద్వారా ఫోన్లో బాధితునితో మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తానని మంత్రి తెలిపారు.

ఘనంగా గరిమెళ్ళ సత్యనారాయణ వర్ధంతి

విశాలాంధ్ర-ధర్మవరం : స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయులు తిరుగుబాటు చేయడానికి తెలుగులో పాటలను రచించిన మహాకవి కీర్తిశేషులు గరిమెళ్ళ సత్యనారాయణ 72వ వర్ధంతి వేడుక లను బుధవారం ఘనంగా నిర్వహించినట్లు వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చౌడప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గరిమెళ్ళ సత్యనారాయణ చిన్నప్పటి నుంచే పాఠశాలలోనే జానపద గేయాలతో శ్రమదోపిడి, ఆకలి చావులు, పోలీసుల అరెస్టులు, అంటరానితనంపై పోరాడా రన్నారు. వారు మరణించేటప్పుడు ఐదు సంవత్సరాలు కటిక పేదరికం అనుభవించారన్నారు. 2020వలో రాజమండ్రిలో శిక్షణ కళాశాలకు వారి పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. నేటి విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, బొమ్మన్న, అజంతా కృష్ణ, సాకే వెంకటేష్, రామాంజనేయులు, దేవర కొండ నరసింహులు, షాకే వీరనారప్ప, పెద్దన్న, మల్లికార్జున, నాగార్జున, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రైతు సేవా సిబ్బందికి శిక్షణ ..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి సామర్థ్యం పెంపుపై బుధవారం శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, వివిధ పంటలలో చీడపీడల నివారణ చర్యలు గురించి అధికారులు వివరించారు. ఏపీఎంఐపి పిడి సుదర్శన్ మాట్లాడుతూ స్ప్రింక్లర్ల పరికరాలు 30 వేల హెక్టార్లు జిల్లాకు మంజూరయ్యాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్.. మామిడిలో పూతకు యాజమాన్య పద్ధతులను వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు మాట్లాడుతూ ఈ పంట నమోదు చేయాలని సూచించారు. ఏపీఎంఐపిడి శ్రీ సుదర్శన్ డిహెచ్ఓ చంద్రశేఖర్, ఏడి ఏ రెగ్యులర్ ధర్మవరం శ్రీకృష్ణయ్య, సిరికల్చర్ అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడీఏ సనావుల్లా, డివిజన్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో ఆవుకు గాయాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు:

చిలమత్తూర్ పంచాయితీ పరిధి లోని ఆదేపల్లి గ్రామ సమీపంలో బుధవారం చిరుత దాడిలో ఆవు తీవ్రంగా గాయపడింది. గ్రామ స్తులు తెలిపిన వివరాలు.. ఆ గ్రామానికి చెందిన ఆదినారాయ ణప్పకు చెందిన ఆవుపై చిరుత దాడి చేయడంతో ఆవు భయ భ్రాంతులకు గురై అంబా అరవడంతో చుట్టూ ప్రక్కల ఉన్న రైతులు కేకలకు చిరుత ఎర్రకొండ అడవిలోకి వెళ్లిపోయింది. అంతకుమునుపు గొర్రెల మందపై వచ్చిందని దాన్ని చూసిన కాపర్లు పరుగులు తీశారు. ఇటీవల గొర్రెలను కూడా చంపితింది. ఆ చిరుత దాడి నుండి తమను, పశువులను గొర్రెలను కాపాడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర-కొత్తచెరువు : పరిగి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న షేక్ మహమ్మద్ షఫీవుని విధుల నుండి సస్పెండ్ చేసినట్టు బుధవారం డీఈవో కృష్ణప్ప, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ మార్కెట్ పేరుతో పేద ప్రజలను మోసం చేసినందున విచారణ నిమిత్తం ఈయనపై చర్యలు తీసుకున్నామన్నారు.

భగవద్గీత శ్లోకాల పోటీల్లో ప్రతిభ ..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం శివానగర్ లోని బ్రిలియంట్ స్కూల్ పాఠశాల 70 విద్యార్థులు అనంతపురంలోని ఇస్కాన్ వారు నిర్వహించిన భగవద్గీత శ్లోక పారాయణంలో పాల్గొని అద్భుతంగా శ్లోకములను పారాయణం చేశారని బుధవారం కరెస్పాండెంట్ సివి శేషు తెలిపారు. అనంతరం అనంతపురం ఇస్కాన్ అధ్యక్షులు సత్య గోపీనాథ్ దాస్ నుండి ప్రశంసా పత్రాలు పొందార తెలిపారు. చదువుతోపాటు మన ఆధ్యాత్మిక, భగవద్గీత లాంటి చదవడం వల్ల మంచి మేధస్సు కూడా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కే.హెచ్ .ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ అధ్వర్యంలో "విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 " అనే అంశంపై అవగాహన కార్యక్రమం కళాశాలలో నిర్వహించామని ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్.నారాయణ స్వామి, ఆంగ్ల అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉరవకొండ, "విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ -2047-విద్యాలో నైతిక విలువల ప్రాముఖ్యత" అంశంపై... భారతదేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్రను చక్కగా వివరించారని తెలిపారు. ఇందు లో భాగంగా కుటుంబంలోని వ్యక్తుల మధ్య సామాన్యం, సామాజిక చింతనపట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విలువలతో కుడిన విద్యను అభ్యసించుకుని భారత దేశ భవిష్యత్తు అంతా యువతపై అధరపడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.బి.వెంకట రాముడు గణాంక శాస్త్రము ఉపన్యాసకులు ఎన్.ఎస్.ఎస్.అధికారి, ఉరవకొండ. డా.బి.గోపాల్ నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి, ఎస్.చిట్టెమ్మ, ఎ.కిరణ్‌కుమార్, బి.త్రివేణి, ఎన్.షమీఉల్లా, ఎస్.పావని, ఎ.ఎం.భువనేశ్వరి, పుష్పావతి, జి.మీనా, ఆనందు, బోధనేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబయ్య స్వామి ఉరుసులో బాలుడు అదృశ్యం

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని బాబయ్య స్వామి ఉరుసుకు విచ్చేసినటువంటి భక్తాదులలో ఉత్సవంలో చిన్నారి మహమ్మద్ అల్మాన్(4) అదృశ్యమైనట్లు పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు, బాలుడు టౌన్ దర్గా వెనక వైపు షెడ్డులో ఆడుకుంటూ తప్పిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. బాలుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎవరికైనా బాలుడి ఆచూకీ తెలిసిన యెడల పెనుకొండ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు.

అణ్ణమ్మ, చౌడేశ్వరిదేవిలకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామ ప్రజలను చల్లగా దీవించి తల్లీ.. నిత్యం నీ పూజల్లో ఉంటూ మరో ఏడాది ఈనాటికీ తిరిగి తీసుకువస్తాం కరుణించి కాపాడాలని తిరుగు ప్రయాణంలో అన్నమ్మ దేవతను చోళసముద్రం గ్రామ ప్రజలు మొక్కుకున్నారు. బెంగళూరు మహాసంస్థాన గ్రామదేవత అణ్ణమ్మ, చోళసముద్రం గ్రామ దేవత చౌడేశ్వరిదేవి అమ్మవారులకు బుధవారం ఉదయం కరణం రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులుగా వివిధ పూజలు అందుకున్న అణ్ణమ్మ దేవతను బెంగళూరు నగరానికి మేళాతాళాలు, డప్పులు, కొమ్ముతో సాగనంపారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి వివిధ పూజలు అనంతరం ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్ సతీమణి కృష్ణప్రియ అమ్మవారికి వడిబియ్యం కట్టారు. తోడ్పాటు అందించిన ఆయుగాళ్లు అందరినీ సన్మానించారు..

చాదర్ సమర్పించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : బాబా ఫకృద్దీన్ 752వ గంధం బాబయ్య ఉరుసు మహోత్సవంలో బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ కుటుంబసమేతంగా పాల్గొని స్వామి వారికి చాదర్ సమర్పిం చారు. మతపెద్దలు స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. రాష్ట్ర మాజీ షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ పాలసముద్రం ఫకృద్దీన్ సాబ్ పాటు మైనారిటీ నాయకులు తయుబ్, సద్దాం,పట్టణ కన్వీనర్ నరసింహ, కొండల రాయుడు,శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ అనంతచారి పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం చౌక ధాన్యపు డిపో డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయించిన గడువు వరకు లబ్ధిదారులకు నిత్యావసర సబ్సిడీ సరుకులు అందించాలన్నారు సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసుల రెడ్డి, డీలర్లు రాజారెడ్డి, ఎద్దుల సునీతా రెడ్డి. హాజరయ్యారు.

పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: రబీలో సాగు చేస్తున్న రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి మెరుగైన పంటలు సాధించాలని ఉద్యాన పంటల అధికారి ప్రతాప రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని మేకల చెరువు,ఎదురుదోన గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతు రంగారెడ్డి టమాటా పొలంను పరిశీలించి తగు సూచనలు చేశారు. ముఖ్యంగా సూక్ష్మ పోషకాల లోపం ఉన్నట్లయితే ఫార్ములా ఫోర్ వాడాలని, అలాగే వేస్ట్ డీకంపోజర్ వాడటం వలన పురుగు, తెగులు తో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి,రైతు సేవా కేంద్రం సిబ్బంది సుస్ముభాష,రైతులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కాకి గ్రామ పంచాయతీలోని కె.బ్యాడగేరి గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య గర్భకోశ శిబిరాన్ని సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా టీడీపీ మండలాధ్యక్షుడు దాసిరెడ్డి, జిల్లా టీ.ఎన్.టీ.యూ.సీ ఉపాధ్యక్షుడు బ్యాడగేరి మూర్తి,ఆసుపత్రి కమిటీ సభ్యులు కాంతరాజు, మంజునాథ్ ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని పశు గణాభివృద్ధి సంస్థ మందులను సరఫరా చేశారు. డీ.ఎల్.డీ.ఏ జిల్లా కార్య నిర్వహణ అధికారి టీ.వీ సుధాకర్, పశు వైద్య శాఖ సంచాలకులు ఏడీ అమర్ ఈ పాల్గొన్నారు.

'కరికెర చిగతుర్పిలో పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని కరికెర,చిగతుర్పి రైతు సేవ కేంద్రాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రాగి సాగులో పాటించాల్సిన మెలకువ లను వివరించారు. అనంతరం కంది,రాగి పంట పొలాలను సందర్శించి వాటిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలను వివరించారు. వ్యవసాయ అధికారి వీర నరేష్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా మేనేజర్ బాయరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి హేమలత పాల్గొన్నారు.

వేలం ద్వారా రూ.3.60 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం చింత చెట్ల ఫల సాయాన్ని సర్పంచ్ సదానంద్ గౌడ్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, కార్యదర్శి ఉషారాణి, పంచాయతీ టిడిపి కన్వీనర్ హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు. దేవగానపల్లి చింతతోపు మరియు గౌడనకుంట చింత తోపును వేలంపాట నిర్వహించగా రమేష్, రంగప్ప అనే వేలం పాటదారులకు 3.60 లక్షలకు వేలం దక్కినట్లు గ్రామ కార్యదర్శితెలిపారు.

చిన్నారిని ఎత్తుకెళ్తున్న మతిస్థిమితం లేని వ్యక్తికి దేహశుద్ధి

విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో ఓబిఆర్ కొత్తపల్లి గ్రామానికి చెందిన 7 సంవత్సరాల బాలిక తల్లి కలిసి ఓబిఆర్ కొత్తపల్లి నుంచి తలుపుల బ్యాంకు పనిమీద బ్యాంకుకు వెళుతుండగా గమనించిన చక్రాయపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓబులేసు అనే వ్యక్తి చిన్నారిని తీసుకెళ్తుండగా పూల బజార్ సమీపంలో చిన్నారి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. చిన్నారిని రక్షించి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పాప తల్లిదండ్రులను పోలీసులు పిలిపించి పాపను అప్పగించారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. గ్రామాలలో అనుమానస్పద వ్యక్తులు తిరుగుతుంటే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై నరసింహుడు తెలియజేశారు.

నాణ్యమైన విద్యనందించడమే ఎల్ఆర్‌జీ లక్ష్యం

విశాలాంధ్ర - హిందూపురం : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఎస్ఆర్‌జి విద్యాసంస్థలను స్థాపించినట్లు విద్యా సంస్థల డైరెక్టర్, ప్రముఖ వ్యాపారవేత్త నిఖిల్ గోవింద్ రామ మూర్తి పేర్కొన్నారు. బుధవారం మండలం పరిధిలోని కిరికెర వద్ద వున్న ఎల్ఆర్‌జీ విద్యా సంస్థల్లో ఫౌండర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అధితులుగా పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ మూర్తి, వ్యాపార వేత్త సిద్ధారెడ్డి, విద్యాసంస్థల సెక్రెటరి బాలసుందరంలు హాజర య్యారు. నైతిక విలువలతో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాల పేరును నలుదిశలా చాటాలన్నారు. గ్రామీణ పాఠశాల సెక్రటరి బాలసుందరం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల కోసం యోగా, వ్యాయామ, గేమ్స్, స్పోర్ట్స్‌తో పాటు ఎన్సిసి ఏర్పాటు చేసి విద్యార్థులను తీర్చిదిద్దుతు న్నామన్నారు. విద్యతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు మెమెంటోలు, మెరిట్ స్కాలర్షిప్లను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఎఓ సంజీవరెడ్డి, ఎల్ఆర్‌జీ. జూ.కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, పబ్లిక్ స్కూల్ హెచ్ఎం భారతీ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి విరాళాలు..

విశాలాంధ్ర-లేపాక్షి: స్థానిక లేపాక్షి పంచాయితీ కార్యా లయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి చోళసముద్రం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఎ కేశవమూర్తి రూ.11116లు, మాజీ ఎంపీపీ వెంకటేష్ వెంకటేశ్ రూ.5116లు విరాళంను బుధవారం ఉదయం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళా దాతలకు ప్రెస్ క్లబ్ కమిటి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

విద్యుత్ ఆదాచేయడంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులచే విద్యుత్ వినియోగం అదా చేయడంపై బుధవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఎనర్జీ క్లబ్ ద్వారా ఎనర్జీ వీక్ లో భాగంగా , విద్యుత్ ను ఎలా వినియోగించుకోవాలి ఎలా అదా చేయాలి అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదర్శ పాఠశాల నుంచి పురవీధుల గుండా ప్లకార్డులు చేతపట్టుకొని ర్యాలీగా వెళ్లి బస్ స్టాండ్ ఆవరణంలో మానవ హారంగా ఏర్పడ్డారు. ప్రిన్సిపాల్ జాఫర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సభ్యత్వంతో ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా

విశాలాంధ్ర-తనకల్లు: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పరిధిలోని ఈసోదు గ్రామంలో బూత్ కన్వీనర్ సుంకర మురళి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు టీడీపీ చేపట్టిన సభ్యత్వం ఒక వరమని సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా వర్తిస్తుందని ముఖ్యంగా వాహనదారులు కార్మికులు, రైతులు సభ్యత్వం తీసుకోవాలన్నారు. కదిరిని రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కంటే ముందు వరుసలో నిలపాలని కందికుంట వెంకట ప్రసాద్ కోరికను తీర్చడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి జీడిపల్లి విష్ణువర్ధన్ వాణి మంజుల జరీనా లక్ష్మీదేవి ఆపరేటర్స్ అజయ్ కుమార్ హరి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి : పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: పద్మశాలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో నూతనంగా ఎంపికైన పద్మశాలీ కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్షులైన పుత్తరుద్రయ్య,జింక నాగభూషణం తోపాటు పలువురు పద్మశాలి కులస్తులు పరిటాల శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో పద్మశాలీలు కూటమికి అండగా నిలిచారని... ధర్మవరంలో కూటమి అభ్యర్థి సత్యకుమార్ గెలుపు కోసం పనిచేశారని అన్నారు. పద్మశాలీలలో ఎక్కువగా చేనేతరంగంపై ఆధారపడి ఉన్నారని వారి సమస్యలను ఇప్పటికే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. చేనేత వృత్తికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా కార్మికులకు మెరుగైన జీవితం ఉండే విధంగా.... ధర్మవరంలో చిన్న తరహా పరిశ్రమల గురించి చర్చిస్తున్నట్లు వివరించారు పద్మశాలీలు ఐక్యంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఈ సందర్భంగా శ్రీరామ్ ఆకాంక్షించారు.

పట్టణంలోని చెరువు కట్ట వద్ద ఉన్న అయ్యప్ప స్వామి భజన మందిరంలో ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తన మేనకోడలు వడ్లమూడి మీరా పేరు మీదుగా మాలదారులకు అన్నదానం చేశారు. ముందుగా అయ్యప్ప స్వామికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుస్వాములు పరిటాల శ్రీరామ్‌ను ఆశీర్వదించారు. అనంతరం మాలదారులకు శ్రీరామ్ స్వయంగా భోజనం వడ్డించారు. తన సోదరి కుమార్తె పేరుపై అయ్యప్ప మాలదారులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఇది తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 19, డిసెంబర్ 2024

హక్కుల పరిరక్షణే రాజ్యాంగ లక్ష్యం

ఘనంగా ప్రపంచ మైనార్టీ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - హిందూపురం: అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మైనార్టీ హక్కుల దినోత్సవం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాధ్యతలను గుర్తు చేయడంతో పాటు హక్కులను పరిరక్షించడమే భారత రాజ్యాంగ ముఖ్య ఉద్దేశమని న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను విస్మరించకుండా హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది జి. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, కళావతి, నవేరా, సంతోషి కుమారి, హబ్సా మాట్లాడారు. భారత రాజ్యాంగంలో అన్ని మతాలు, కులాల వారికి సమానమైన అవకాశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలు మరింత అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు, ప్రభుత్వాలకు రాజ్యాంగం ద్వారా మార్గ నిర్దేశం చేయడం జరిగిందని, అందుకు అనుగుణంగా మైనారిటీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రత్యేక రిజర్వేషన్ సదుపాయాలు సైతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించి ఉత్తమ పౌరులుగా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ ఫోన్ ను కేవలం అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, అదే విధంగా తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. మైనార్టీల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలను సైతం ప్రభుత్వాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతం ఎన్నో మెరుగైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, దీనికి తోడు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు 18 ఏళ్ల వయసు వచ్చేంతవరకు వివాహం చేసుకోరాదన్నారు. విషయంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. 14 సంవత్సరాల వరకు పిల్లలు తప్పనిసరిగా విద్యను నేర్చుకోవాలన్న ఉద్దేశంతో భారత రాజ్యాంగం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నూర్ షరీఫ్, లోక్ అదాలత్ సిబ్బంది శారద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పేపర్స్ వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించే మోడల్ పేపర్లను మంచాల చంద్రశేఖర్ సౌజన్యంతో ధర్మవరం యుటిఎఫ్ పట్టణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో ధర్మవరంలోని కొత్తపేటలో గల పురపాలక బాలికల రైల్వే హై స్కూల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి చదువుతున్న 87 మంది బాలికలకు మోడల్ పేపర్స్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ స్థానిక పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి మాట్లాడుతూ విద్యార్థులు మోడల్ పేపర్స్ ను బాగా చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించి,మీ తల్లి తండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. యుటిఎఫ్ సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది మోడల్ పేపర్ల ప్రచురణ నిర్వహిస్తున్నదని తెలిపారు. మోడల్ పేపర్ల రూపకల్పనలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రూపొందించబడి అతి తక్కువ ధరకు తెలుగు తోపాటు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు ఉండే విధంగా, 100 రోజుల ప్రణాళికకు అనుకూలంగా తయారుచేసి అందించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లతా దేవి, పట్టణ యూటీఎఫ్ మహిళా విభాగం నాయకులు నాగేంద్రమ్మ, స్థానిక ఉపాధ్యాయ బృందం శారద, కరుణ, నీరజ, పూజారి రమేష్ , పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

గోతులు లేని రోడ్లు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో రోడ్లపై ప్యాచ్ వర్కును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో కేంద్రంలో రోడ్లపై గుంతల ఏర్పడిన సమస్యల గురించి మంత్రి సత్తి కుమార్ యాదవ్ తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి పై అధికారుల తీసుకెళ్లే ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం గుంతల ప్యాచ్ వర్క్ ను ప్రారంభించారు మండలంలో వారంలోపు గుంతలు లేని రోడ్లను చేస్తామని చెప్పారు.

ఇంటింటా ఫీవర్ సర్వే తనిఖీ

విశాలాంధ్ర-యాడికి : వీరన్నపల్లె గ్రామం, యాడికి 3వ సచివాలయ పరిధిలో చేపట్టిన ఇంటింటి ఫీవర్ సర్వేను బుధ వారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు తనిఖీ చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామస్తులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో పాటు ప్రతి శుక్రవారం ఇంట్లోని కుండలను కడిగి ఆరబెట్టిన అనంతరం అందులో నీటిని నింపుకోవాలని తెలిపారు. రక్త పూతలను ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఏఎన్ఎంలు ప్రమీల మరియమ్మ ఆశా కార్యకర్తలు నాగజ్యోతి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అభినందన సభలో గుమ్మనూరు జయరాం..

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణం పరిటాల రవి కల్యాణ మండపం లో ఇటీవల ఎన్నికైన సాగునీటి సంఘం ఛైర్మెన్లు, వైస్ ఛైర్మెన్లు, డైరెక్టర్ లకు అభినందన సభ బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిదులుగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సోదరుడు గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఎన్నికల అనంతరం మొట్టమొదటి సారిగా జరిగిన సాగునీటి ఎన్నికల్లో మీరందరు ఎన్నికవడం చాలా సంతోషకరమని మీరందరు రైతన్న సమస్యల కోసం పని చెయ్యాలని సూచించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా అన్ని కులాల వారికి ప్రాధాన్యత ఇచ్చి వారికి అండగా ఉంటామని అన్నారు, సాధారణ వ్యక్తులను కూడా సర్పంచులను ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా చేసిన ఘనత తనది అని కచ్చితంగా రాబోయే రోజుల్లో కూడా ఇలాగే చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం 3 మండలాల టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం మార్గం

విశాలాంధ్ర-శెట్టూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులో భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని తాహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కార మార్గమే రెవిన్యూ సదస్సులు అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సమస్యను బట్టి కాలపరిమితి ఉంటుందని వన్ బీ సర్వే నెంబర్లు గల్లంతు సరిహద్దులు ఆర్ ఓ ఆర్ వంటి, జాయింట్ లింకులు సమస్యలతో రైతులు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, మండల సర్వేర్ మున్వర్ భాష, ఆర్ ఐ గోవింద్ రెడ్డి, వీఆర్వో యశ్వంత్, సర్వేర్ మధు, ప్రజాప్రతితులు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం ప్రారంభం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిదిలోని 44వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్ పోస్ట్ లో గల సమర్థనం దివ్యాంగుల ట్రస్ట్ లో నూతన వసతి గృహాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ మహంతేష్ చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ లో శిక్షణ తీసుకొనే దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సౌకర్యంగా ఉండేందుకు రూ.25 లక్షలు వెచ్చించి వసతి గృహం నిర్మించినట్టు తెలిపారు. బాలికలు, బాలురుకు వేర్వేరుగా వసతి గృహాలు నిర్మించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాన్ ఇండియా ఎస్ ఆర్సీ హెడ్ చంద్రశేఖర్, సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, ట్రైనర్లు నరసింహమూర్తి, కవిత, మొబైలిజర్స్ ఉమ మహేష్, రామంజీ, ప్లేస్మెంట్ అధికారి ఏర్రి స్వామి, వార్డెన్ వెంకటేష్, ప్రియాంక, సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

వారికి సహాయ సహకారాలను అందేలా చూడాలి

విశాలాంధ్ర-అనంతపురం: షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని శివ్ నారాయణ్ శర్మ, కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ... ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డ్వామా పిడి సలీం భాష, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పీడీ వనజా అక్కమ్మ, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్, వికలాంగుల సంక్షేమ శాఖ, గ్రౌండ్ వాటర్ సంబంధిత శాఖల అధికా రులు, పాల్గొన్నారు.

మోడల్ పేపర్స్ వితరణ

విశాలాంధ్ర-పెనుకొండ: 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించే ఎస్ఎస్సి మోడల్ పేపర్లను బుధవారం గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ సౌజన్యంతో గుట్టురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులందరికీ మోడల్ పేపర్స్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధాత సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మోడల్ పేపర్స్ ను బాగా చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించి మన ఊరికి, మీ తల్లి తండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఈ పాఠశాల లో 10 వ తరగతి పరీక్షలలో మొదటి, రెండవ స్థానం సాధించే విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ వరకూ చదివించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది మోడల్ పేపర్ల ప్రచురణ నిర్వహిస్తున్నదని, మోడల్ పేపర్ల రూపకల్పనలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రూపొందించబడి అతి తక్కువ ధరకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు ఉండే విధంగా, 100 రోజుల ప్రణాళికకు అనుకూలంగా తయారుచేసి అందించడం జరుగుతున్నదని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జు నుడు మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్ నుంచి ప్రతి ఏడాది 70 నుంచి 80 మార్కుల ప్రశ్నలు వస్తున్నాయని, ఈ మోడల్ పేపర్ గ్రామీణ విద్యార్థుల శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాయకులు పెద్ది రాజు, ఆదిజినేష్ మరియు తెలుగు నాడు విద్యుత్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, తెలుగు దేశం పార్టీ నాయకులు నాగార్జున తదితరులు , గోవిందు , మహబూబ్ బాషా, రాజు పూజారి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూముల మార్కెట్ విలువలను క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర-అనంతపురం: భూముల మార్కెట్ విలువలను క్షుణ్ణంగా పరిశీలించాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మార్కెట్ విలువల సవరణ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, అనంతపురం జిల్లా రిజిస్ట్రార్, శ్రీ సత్యసాయి జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పరిషత్ సీఈఓ మరియు సబ్ రిజిస్ట్రార్లు, సంబంధిత మునిసిపల్ కమిషనర్లు అహుడా సెక్రెటరీలు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) నిర్వహించారు.ఈ సందర్భంగా శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు 2024 సంవత్సరానికిగాను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మార్కెట్ వేల్యూ విలువలను పెంపుదలను చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పెంచిన మార్కెట్ విలువలను ప్రజలకు తెలిసే విధంగా రిజిస్ట్రేషన్ శాఖ వారి వెబ్సైట్ సమాచారం కోసం రిజిస్ట్రేషన్ .ఏపీ .గోవ్ .ఇన్ /ఇగ్రస్ నందు మరియు ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో నోటీసు బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయం ఫోన్ నెంబర్లను కూడా నోటీసు బోర్డు నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెరిగిన వ్యాల్యూకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 24 వరకు ప్రజలు తెలియజేయవచ్చునని, అభ్యంతరాలు వచ్చిన వాటిని పరిగణంలో తీసుకొని డిసెంబర్ 27న విలువల సవరణ కమిటీ సమావేశంలో చర్చించిన తర్వాత ఆమోదం పొంది పెంచబడిన భూములకు సంబంధించి జనవరి 1నుండి అమలులోనికి రావడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ వాల్యూ సవరించిన సమాచారాన్ని (సిఏఆర్డి) ద్వారా డిపార్ట్మెంటల్ వెబ్ సైట్‌లో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, శ్రీ సత్యసాయి జిల్లారిజిస్ట్రార్,జిల్లా పరిషత్ సీఈఓ వెంకటసుబ్బయ్య, సబ్ రిజిస్ట్రార్లు, సంబంధిత మునిసిపల్ కమిషనర్లు, అహుడా సెక్రెటరీ పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ ఘనపరిచిన బ్రిలియంట్ స్కూల్

విశాలాంధ్ర-ధర్మవరం: భగవద్గీత శ్లోక పోటీల్లో ధర్మవరం శివానగర్ లోని బ్రిలియంట్ స్కూల్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచడం జరిగిందని కరెస్పాండెంట్ సివి శేషు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలోని ఇస్కాన్ వారు నిర్వహించిన భగవద్గీత శ్లోక పారాయణము నందు మా పాఠశాల నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొని అద్భుతంగా శ్లోకములను పారాయణం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అనంతపురం ఇస్కాన్ అధ్యక్షులు సత్య గోపీనాథ్ దాస్ నుండి ప్రశంసా పత్రములను పొందడం జరిగిందని తెలిపారు. చదువుతోపాటు మన ఆధ్యాత్మిక, భగవద్గీత లాంటి చదవడం వల్ల మంచి మేధస్సు కూడా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి,లక్ష్మీదేవి,సుబ్బరాయుడు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురం గ్రామంలో తహసిల్దార్ యూనస్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభలు ద్వారానే పరిష్కారం చేసుకోవచ్చని ప్రభుత్వం గ్రామసభలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజలు రెవిన్యూ సమస్యలు, ఇతర సమస్యలను సభలలో పాల్గొని తమ పరిష్కరించుకోవచ్చని, పరిష్కారానికి గ్రామసభ ఒక వేదిక అని,సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు అంజనమ్మ, కార్యకర్తలు రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగళిలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రమైన అగళిలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుకు తాసిల్దార్ సుబ్బారావు జడ్పీటీసీ ఉమేష్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించు కోవడానికి ఈ రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ ఎంపీటీసీ రంగమ్మ నాగోజప్పలు బీసీ కులస్తులకు స్మశాన వాటికను కేటాయించాలని ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్బారావు కు వినతి పత్రం సమర్పించారు,అనంతరం రైతులు వివిధ భూ సమస్యలపై అధికారులకు అర్జీలుసమర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండోఅధ్యక్షులు శ్రీనివాస్ ఎంపీటీసీ సభ్యులు రంగమ్మ నాగోజప్ప ఆర్ ఐ చంద్రశేఖర్ విఆర్ఓ దొడ్డే గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలు నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని రేణిమకులపల్లి గ్రామంలో దొంగతనాల నిర్మూలనపై ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ చైన్ స్నాచింగ్,ఇండ్ల తాళాలు పగల గొట్టి,సైబర్ క్రైమ్ ,నకిలీ బంగారం, బైక్ దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు గాని,100 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. అంతేకాకుండా ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ఉరవకొండ : సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించిన ఎలాంటి సమస్య అయినా ఈ సదస్సులో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా గ్రామంలో ఏసమస్య ఉన్నా చెప్పాలనుకునేవారు అర్జీ రూపంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, దేవదాయ శాఖ అధికారి విజయకుమార్,మండల రెవిన్యూ అధికారులతో పాటు టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందు రైతులు పాల్గొన్నారు.

తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , సైన్స్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ విద్యార్థులు తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. సి. యువరాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ విజయ్ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్, ఇంటర్నేషనల్ రిలేషన్ మేనేజర్ యు విజయలక్ష్మి అభినందించారు.

హొంగార్డుల శాలరీ ప్యాకేజీపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా హొంగార్డుల వినతిపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ సానుకూల స్పందించారు. హొంగార్డుల వినతి మేరకు బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో హొంగార్డుల శాలరీ ప్యాకేజీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి మరియు ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈనెల 6 వ తేదీన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ హొంగార్డ్స్ దర్బార్ నిర్వహించి హొంగార్డుల సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆసందర్భంగా పాల్గొన్న హొంగార్డులు తమ శాలరీ బ్యాంకు ఖాతాల మార్పు గురించి సమిష్టిగా ఎస్పీ కి విన్నవించారు. హొంగార్డుల శాలరీ ఖాతాను యాక్సిస్ బ్యాంకు నుండీ ఎస్బిఐ కు మార్చాలని ఎస్పీ ని అడిగారు. ఇందుకు సానుకూలంగా స్పందించారు. ఆరోజున మాట ఇచ్చిన ప్రకారం ఎస్పీ గారు బుధవారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థానిక శాఖ వారితో సమావేశం ఏర్పాటు చేయించారు. ఎస్బిఐ బ్యాంకు నుండీ విచ్చేసిన అధికారులు ఆ బ్యాంకు నుండీ ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో క్షుణ్ణంగా అవగాహన చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు మధు, రాముడు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, స్థానిక ఎస్బిఐ అధికారులు వేణుగోపాల్, రాఫెల్ రాజు, నవీన్ మురహరి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గ్రామాలలో పారిశుద్ధ్య పనులతో పాటు అభివృద్ధి కార్యక్ర మాలు చేయాలని బొమ్మనహాళ్ ఈఓపీఆర్డీ దాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామసచివాలయ సిబ్బందికి, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వారికి అవగాహన కల్పించారు. గ్రామాలలో మురికినీరు నిలువ ఉండకుండా డ్రైనేజీలు శుభ్రపరుస్తూ పారిశుద్ధ్య పనులను ఎప్పటికపుడు పూర్తి చేస్తుండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఈఓపీఆర్డీ తెలిపారు.